

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ భేటీ అయ్యారు. - నవతరం, విజయవాడ


# నవతరం

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2018/76747

TABLOID

NAVATARAM | PAGES: 04 | TABLOID 25-09-2026


# మట్టి గణపతినే పూజిద్దాం..

- సామాజిక కార్యకర్త కేలా రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్, నవతరం:** మేడ్చల్ జిల్లా సూరారం గ్రామం లక్ష్మీ నగర్ కాలనీవాసులందరూ అధ్యక్షులు అమృతారెడ్డి, కార్యదర్శి శంకర్రావు ఆధ్వర్యంలో గణనాధుడిని నవరాత్రులు పూజించి కమిటీ సభ్యులందరూ వారి చేతుల మీదుగా నీటితో కరిగించి అట్టి మట్టిని ఇంటి వద్ద పూల మొక్కలకు పెరటిలో చెట్లకు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని, కాపాడుకుంటూ, నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు వాడబోమని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తీస్తామని, తమ పిల్లలకు ఈత ఒక సాధన అని తెలియపరుస్తూ.. ఈత నేర్పిస్తామని కేలా రవీందర్ ముదిరాజ్ సాక్షిగా ప్రమాణం చేశారు. ఇది చూసినవారు ఆశ్చర్యపోతూ ఇలాంటి సూచనలు చేయడం చాలా అరుదు, రవీందర్ ముదిరాజ్ చెప్పింది అక్షరాల నిజమని, భవిష్యత్తులో నీటి దొంగలు వచ్చి ఇంట్లో బిందెలెత్తికే ప్రమాదం ఉందని రవీందర్ చెప్పడంతో తామంతా ఆలోచించామని కాలని ప్రజలు అనుకోవడం, తప్పనిసరిగా ఇంకుడు గుంతలు తీసుకుందామని ముచ్చటించుకోవడం చాలా మంచి పరిణామన్నారు కాలనీవాసులు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త. ప్రకృతి ప్రేమికుడు కేలా రవీందర్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.







# గణపతి బప్పా.. మోరియా..

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నవతరం):** భక్తి, ఆధ్యాత్మికత, సేవా స్ఫూర్తి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ మహాదేవపురం డివిజన్ దేవేందర్‌నగర్ పోచమ్మబస్తీలో ప్రతిష్ఠించిన ఏకదంత గణనాథుడు తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్నాడు. చివరిరోజు భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ గణనాథుడిని వాడవాడలా ఊరేగించి కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టి సేవాభావాన్ని చాటుకున్నారు. ఉత్సవాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా ఆధ్యాత్మిక చింతన, సేవ, సోదరభావం, సామాజిక ఐక్యతకు వేదికగా నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న ఏకదంతుడిని చివరిరోజు ప్రత్యేకంగా అలంకరించి భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. యువత, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు. అనంతరం ఐడీఎల్ చెరువుకు తరలించి గంగమ్మ ఒడికి చేర్చారు. నిమజ్జన కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తులను ఆకట్టుకుంది. సూరారానికి చెందిన భక్తుడు శ్రీనివాస్‌గౌడ్ రూ.30,011కు తొలి లడ్డూను దక్కించుకోగా, గాజులరామారం వినస్ రాక్స్ హైట్స్ కాలనీకి చెందిన శ్రావణ్‌రెడ్డి రూ.51,000కు రెండో లడ్డూను కైవసం చేసుకున్నారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వహించిన లక్కీ డ్రాలో ముగ్గురు విజేతలు నిలిచారు. తొలి లడ్డూను పోచమ్మబస్తీకి చెందిన మాదగారి సాయినవదీప్-సుగ్రీవుడు ముదిరాజ్, రెండో లడ్డూను ఐడీఎల్‌కు చెందిన నీరుడి శివకుమార్-అనుష దంపతుల కుమార్తె హరిణి, మూడో లడ్డూను పోచమ్మబస్తీకి చెందిన శ్రీకాంత్‌రెడ్డి కైవసం చేసుకున్నారు. లడ్డూలు దక్కించుకున్న విజేతలను ఉత్సవ కమిటీ పెద్దలు సుగ్రీవుడు ముదిరాజ్, ఆయన మిత్రబృందం శాలువాలతో సన్మానించి లడ్డూలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పోచమ్మబస్తీ మాజీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లీగల్ ఇన్‌చార్జి అడ్వకేట్ శివానంద్, తెలంగాణ ఉద్యమకారులు రాంచందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్‌రెడ్డి, సింహాద్రి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, భగవంతుగౌడ్, అమృత్, మల్లేష్, శేఖర్ తదితరులతో పాటు మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణేష్ ఉత్సవాలు భక్తి, సేవ, ఐక్యతకు వేదికగా నిలిచాయి. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణతో సేవా సందేశాన్ని చాటుతూ, చివరిరోజు ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.









# చల్లగా చూడు గణపయ్యా..



**కుత్బుల్లాపూర్, నవతరం:** నియోజకవర్గ పరిధిలోని కురుమ బస్తీ (కుత్బుల్లాపూర్ గ్రామం), ఫస్ట్ ఎవెన్యూ కాలనీ, ఎం.ఎస్.రెడ్డి నగర్ ఫేస్-2, దత్తాత్రేయ నగర్, శ్రీనివాస్ నగర్ ఫేస్-3, సుదర్శన్ రెడ్డి నగర్, వెంకటేశ్వర నగర్, అయోధ్య నగర్ మరియు షాపూర్ నగర్ మార్కెట్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన అనంతరం.. గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరి విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# న్యూజిలాండ్ పర్యటనలో మల్లారెడ్డి

**కుత్బుల్లాపూర్, నవతరం:** రాజకీయాలు.. ప్రజా కార్యక్రమాలు.. విద్యా రంగం.. ఇలా నిత్యం బిజీగా ఉండే మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి న్యూజిలాండ్ పర్యటనలో కాస్త భిన్నంగా కనిపించారు. ప్రకృతి అందాలకు పేరుగాంచిన క్వీన్స్‌టౌన్‌లో మంచు పర్వతాల మధ్య ప్రశాంతతను ఆస్వాదించారు. తెల్లటి మంచు కొండల మధ్య పద్మాసనంలో కూర్చొని కొద్దిసేపు ధ్యానం చేశారు. చుట్టూ గడ్డకట్టే చలి ఉన్నప్పటికీ నిశ్చలంగా మెడిటేషన్‌లో మునిగిపోయారు. మంచు పర్వతాల నడుమ ఆయన ధ్యానం చేస్తున్న దృశ్యాలు ఆకట్టుకున్నాయి. రాజకీయ జీవితంలో నిరంతర బిజీకి కాసేపు విరామం ఇచ్చి.. మంచు పర్వతాల మధ్య మౌనాన్ని ఆస్వాదించిన మల్లారెడ్డి పర్యటనలో ఈ ధ్యాన ఘట్టం ప్రత్యేకంగా నిలిచింది.





# కేబీఆర్ క్రిస్పీ చికెన్ ప్రారంభించిన..
# కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, నవతరం:** సూరారం గ్రామం 293వ సూరారం డివిజన్ లోని బొబ్బల అంజిరెడ్డి ఏర్పాటు చేసిన కేబీఆర్ క్రిస్పీ చికెన్ షాప్ ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డిరిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినెస్ అనుకూలంగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, నర్సింహ, మధుసూదన్ రెడ్డి, కిరణ్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా 'రంగరాయ ప్రసాద్' జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, నవతరం:** బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు 'వాకలపూడి రంగరాయ ప్రసాద్' జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరయ్యారు. నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయ ప్రసాద్ జన్మదిన వేడుకలు నిజాంపేట్ హిల్ కౌంటీలోని వారి నివాసంలో ఘనంగా జరుగగా ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై రంగరాయ ప్రసాద్ గారిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# హ్యాపీ బర్త్ డే గోపరాజు శ్రీనివాస రావు

**కూకట్పల్లి, నవతరం:** శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు జన్మదినం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకలకు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.








**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించడంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు శాలువతో సత్కరించి స్వామివారి ఫోటోను బహుకరించారు. ఆ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు.**

**- నవతరం, కూకట్పల్లి**